# క్లస్టర్ విధానం విద్యార్థులకు ఉపయుక్తం



కార్యశాలలో మాట్లాడుతున్న రమణరావు

**ఎస్వీఎన్‌కాలనీ(గుంటూరు), న్యూస్‌టుడే:** యూజీసీ ఈ ఏడాది నుంచి ప్రారంభించిన క్లస్టర్ విధానం విద్యార్థులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని ఏపీ ఉన్నత విద్యా మండలి అకడమిక్ సలహాదారుడు డాక్టర్ రమణరావు అన్నారు. యూజీసీ సౌజన్యంతో ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయ పరిధిలోని ప్రభుత్వ, ఎయిడెడ్, అటానమస్ కళా శాలల అధ్యాపకుల కోసం 'యూజీ కోర్సుల్లో క్లస్టర్ విధానం' అనే అంశం మీద జేకేసీ కళాశాలలో ఐక్యూఏసీ సెల్ ఆధ్వ ర్యంలో కార్యశాల జరిగింది. కళాశాల ప్రిన్సిపల్ కార్యక్రమా నికి అధ్యక్షత వహించారు. క్లస్టర్ విధానంలో పాఠ్యప్రణాళిక రూపకల్పన, బోధన అనే అంశాల మీద కూలంకషంగా వివరించారు. వివిధ కళాశాలలకు చెందిన 70 మంది అధ్యా పకులు దీనిలో పాల్గొన్నారు. వైస్ ప్రిన్సిపల్, ఐక్యూఏసీ సెల్ సమన్వయకర్త పి.గోపిచంద్ బృందం ఆధ్వర్యంలో కార్య క్రమం జరిగింది. కార్యక్రమంలో విశ్రాంత ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల అధ్యాపకుడు లీలామోహన్, పీజీ కోర్సుల డైరెక్టర్ ఎస్.ఆర్.కె.ప్రసాద్, పాల్గొన్నారు.